





నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784



## రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
**9100900918**
**9100900931**



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శనివారం | 09- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 68 | పేజీలు : 8 | వెల : 4/-




## ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ

- పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ
- ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించినట్లు ప్రకటన

ట్రంప్ సుంకాల బెదిరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు.23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది.

2 లో..



## ఉజ్వల గ్యాస్‌కు కేంద్రం ఊతం

- పీఎం ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు
- చమురు కంపెనీలకు 30 వేల కోట్ల సబ్సిడీ
- చెల్లించేందుకు కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్‌పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగే నష్టాలను భర్తీ చేయడానికి ఈ సబ్సిడీని ఉద్దేశించారు.




3 లో..



## ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావుకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు
- సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్

2 లో..



# దోసకాయా! కాకరకాయా?

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

### బిసి బిల్లుపై ఇరుపార్టీలకు కాంగ్రెస్ సవాల్.. తాజా రాజకీయాలపై సర్వత్రా ఆసక్తి

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటుంబం భరించకోలేక పోతున్నది. అందుకే తరవాత తమదే అధికారం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సర్కార్‌ను విధానాల పరంగా కాకుండా వ్యక్తిగతంగా విమరశలకు దిగుతున్నారు. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత సొంత రాజకీయాలు వంటి విషయాలు కెసిఆర్‌ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందన్న ప్రచారం జోరు పెంచింది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది.ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. బిసి రిజర్వేషన్ల విషయంలో బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బిజెపికి దగ్గర కావడానికి బిఆర్ఎస్ యత్నించిందని కవిత కూడా సంచలన ఆరోపణలు చేసింది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి. ఇకపోతే ఎమ్మెల్యేల అనర్హతపై బిఆర్ఎస్ పట్టుబడుతోంది. మూడునెలల సమయం ఇవ్వడంతో దీనిని గట్టిగా ప్రచారం చేస్తోంది. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్,

మిగతా 2వ పేజీలో..



## కమీషన్ల కోసమే కాళేశ్వరం

- ప్రతీ పథకం వెనకా కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శలు

3 లో..


# పుల్లు వానలు!

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం
- పొంగి ప్రవహిస్తున్న మూసీ నది
- ఈదులవాగులో కొట్టుకుపోతున్న కారును కాపాడిన స్థానికులు
- భారీ వర్షాలతో నగరంలో ఇక్కట్లు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సెక్రటరీ ఇలంబర్తి,సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్, ఈవీ నర్సింహారెడ్డి,జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో

మిగతా 2వ పేజీలో..



## కమ్ముకుంటున్న క్యుములోనింబస్

### భారీ వర్షాల హెచ్చరిక

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు వాతావరణశాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టను న్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి,

మిగతా 2వ పేజీలో..

## అలీబాబా 40 దొంగలు

- కెసిఆర్ కుటుంబానికి ఇది సరిపోతుంది
- అప్పలు చేసి దోచుకోవడంలో అందవేసిన చేయి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అడ్డంగా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. అప్పులుల తెచ్చి అప్పుల్లోనూ కమీషన్లు దండుకున్న ఫ్యామిలీ వారిదని మండి పడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాటాడుతూ.. ఇంకా చెప్పాలంటే అంచనా వేయలేనంతగా రాష్ట్రాన్ని దోచి పడేశారని తెలిపారు. అవినీతి ఎలా చేయాలో

మిగతా 2వ పేజీలో..

## 10న బిజెపిలోకి గువ్వల

- ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు
- టీబీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం ప్రకటించారు.అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలుపుతామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాంచందర్‌రావు

మిగతా 2వ పేజీలో..



## ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్

- బీమా ఎగ్గొట్టారని మండిపడ్డ కెటిఆర్
- గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించారని రేవంత్‌పై ధ్వజం

2 లో..



## కాళేశ్వరం నివేదిక ప్లీజ్

- సిఎస్‌ను కోరిన హరీష్‌రావు
- సీఎస్‌కు వినతిపత్రం సమర్పణ
- రశీదు స్వీకరణ

3 లో..

## ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వుదాం

- పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు చెప్పారు.ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సుతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎసఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ. 750కోట్లు ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రి

మిగతా 2వ పేజీలో..



## బిజెపికి తొత్తుగా ఈసీ

- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ విమర్శలు

3 లో..

## ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ

- పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ
- ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించినట్లు ప్రకటన



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ట్రంప్ సుంకాల బెదిరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కారమార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్

**బీమా ఎగ్గొట్టారని మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటితరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు. మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవర్లకు రూ.5లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్సూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటు-ంబాలకు క్షోభను మిగిల్చింది అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటుంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీఆర్ పేర్కొన్నారు. బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే సెటిల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లేకుంటే డ్రైవర్ల పక్షాన ఆందోళన చేపట్టి, ఈ అమానవీయ సర్కార్ మెడలు వంచుతామని హెచ్చరించారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వుదాం

మొదటిపేజీ తరువాయి..

వర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750కోట్లు ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకువెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.




## సృష్టి కేసులో ఇద్దరు కెజిహెచ్ డాక్టర్లు

**తవ్వినకొద్దీ బయట పడుతున్న అక్రమాలు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** 'సృష్టి' ఫెర్టిలిటీకేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ- ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు- సమాచారం. మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు- తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు- వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల



- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావుకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు
- సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గుతేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్ లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లుట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు.

కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లుట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు. నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్ రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీపరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీబీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు- బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్‌కు బండి అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయి నప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు- బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరిం చారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లా డారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

# దోసకాయా! కాకరకాయా?

మొదటిపేజీ తరువాయి..

బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి. అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది. కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర



పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గతంలో కెటిఆర్, హరీష్ రావుల ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదే క్రమంలో సుప్రీం తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి నిప్పులేనిదే పొగరాదు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక సందర్భం లేకుండా ఇలాంటి వార్తలు రావు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి పొత్తు చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్దంగా లేరు. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. తెలంగాణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని కెటిఆర్ చెబుతున్నారు. తెలంగాణ ఉన్నంతవరకు గులాబీ జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందని కూడా ఎదురుదాడి చేస్తున్నారు. విలీనం లేదా పొత్తు కుదిరితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ..ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం.. అలాంటి పరిస్థితి రాదని.. కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని, పొత్తులకు కూడా దూమని అంటున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## 10న బిజెపిలోకి గువ్వల

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.

## అలీబాబా 40 దొంగలు

మొదటిపేజీ తరువాయి..

అనే యూని వర్సిటీకి కేసీఆర్ ప్రొఫెసర్ అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఖజానా దోచుకోవడంలో కేసీఆర్ ఫ్యామిలీ దిట్ట అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని సుద్దపూసలాగా.. నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫ్యామిలీపై నిప్పులు చెరిగారు. అలీబాబా నలభై దొంగలు అనే -టైటిల్ కేసీఆర్ ఫ్యామిలీకి కరెక్ట్ సెట్ అవుతుందని స్పష్టం చేశారు. వారు స్థాపించిన పార్టీలోని కొత్త ప్రభాకర్ సుద్దపూసలాగా మాట్లాడుతున్నాడని చెప్పారు. ప్రజలకి ఏమైనా చేద్దామంటే ఖజానాలో మిగుల్చకుండా దోచుకొని పోయారంటూ కేసీఆర్ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే బీఆర్ఎస్‌నేత, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై జగ్గారెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవంటూ కొత్త ప్రభాకర్ రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా నా క్యారెక్టర్ గురించి చెబుతారన్నారు. నా క్యారెక్టర్‌కి, ప్రభాకర్ రెడ్డి క్యారెక్టర్‌కి చాలా తేడా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఉన్నంత ఆస్తి నా వద్ద ఉంటే ప్రజలకి ఎప్పుడో పంచేసే వాడినని తెలిపారు. పంచే గుణం మా అమ్మనాన్న నాకు ఇచ్చిన ఆస్తి అని చెప్పారు. భవిష్యత్తులో నేను రూ. వేల కోట్లు- సంపాదించినా వాటిని ప్రజలకే పంచుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నా ఆస్తి నా పిల్లల కోసం కాదని.. ప్రజల కోసమని తెలిపారు. రూ. 1000 కోట్లు కొన్ని గంటల్లోనే పంచేస్తానన్నారు.

## ఫుల్లు వానలు!

మొదటిపేజీ తరువాయి..

గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

## కమ్ముకుంటున్న క్యుములోనింబస్

మొదటిపేజీ తరువాయి..

నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి. మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం



- ప్రతీ పథకం వెనకా కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

**హనుమకొండ- నేటి ప్రభాత సూర్య :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసా బేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

# కనపడవు.. వినపడవు!

- ఆదిభట్ల మున్సిపల్ అధికారుల తీరు ఇది
- అక్రమ నిర్మాణాలకు అండగా నిలబడుతున్న వైనం
- కమిషనర్ కనుసన్నల్లోనే అవధులు, అనుమతుల్లేని కట్టడాలు
- ఉన్నతాధికారులు సైతం నోరుమెదపలేని దుస్థితి
- రాందాస్‌పల్లి మార్గంలో రిసార్ట్స్‌పై అమితమైన ఔదార్యం
- సర్కారు ఆదాయానికి గండిపడుతున్నా వీడని అంధకారం

## కమిషనర్ సాబ్.. ఏ క్యాహై!





**ఆదిభట్ల-నేటి ప్రభాత సూర్య :** అనుమతులు లేని భవనాలను కూల్చివేయండి అని ప్రభుత్వం చెపుతుంటే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తు న్నారు ఆదిభట్ల మున్సిపల్ అధికా రులు. ఎలాంటి అనుమతులు లేకుం డా నిబంధనలు తుంగలో తొక్కి అక్రమంగా రిసార్ట్స్ నిర్మిస్తున్నా పట్టీ పట్టనట్లు అధికారులు వ్యవహరించిన తీరు చూస్తుంటే లక్షల్లో దండుకొని చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఆదిభట్ల పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. వ్యవసాయ భూము లను వ్యవసాయేతర భూములుగా మార్చకుండా అక్రమ రిసార్ట్ నిర్మాణా లకు తెర తీస్తున్నారు. హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి అనుమతులు తీసు కోకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణదారుల నుంచి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రుసుముకు భారీ మొత్తంలో గండి కొడుతున్నారు. నిలువరించాల్సిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోంది. ఆదిభట్ల మున్సిపల్ పరిధి రాందాస్‌పల్లికి వెళ్లే దారిలో ఓ రిసార్ట్‌ను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించడం విమర్శలకు తావిస్తోంది. అనుమతుల రూపంలో ప్రభుత్వనీకి రావాల్సిన ఆదాయానికి గండికొడుతున్నా అధికారులు కేవలం తమ జేబులు నిండితే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ప్రత్యేక అధికారి సదరు అక్రమ నిర్మాణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

### సిఎస్‌ను కోరిన హరీష్ రావు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతి పత్రాలు ఇచ్చినట్లు రశీదులు తీసుకున్నారు. హరీశ రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

# పీఎం ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

**చమురు కంపెనీలకు 30 వేల కోట్ల సబ్సిడీ.. చెల్లించేందుకు కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగే నష్టాలను భర్తీ చేయడానికి ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు సబ్సిడీని కొనసాగించ డానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్దిదారులకు ఎల్‌పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం. మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్), భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్), హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పులనుంచి వినియోగదారులకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ.30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు తెలిపారు అశ్విని వైష్ణవ్. ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మేలో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్‌లు లేకుండా ఎల్‌పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటువంటి డిపాజిట్ లేకుండానే ఎల్‌పిజి కనెక్షన్ అందుకుంటాడు. అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హోస్, డమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్‌లెట్ అందించడంతోపాటు ఇన్‌స్టలేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ డిపాజిట్ ను కవర్ చేస్తుంది. ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు. అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగదారులను కాపాడేందుకు, క్రమబద్ధీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది. సంవత్సరానికి 12 రీఫిల్‌లకు 14.2 కిలోల సిలెండర్‌ను కేవలం 200 రూపాయలకే అందిస్తుంది. ఈ సబ్సిడీని 2023 అక్టోబర్ లో రూ.300కు పెంచారు.




# చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

### బండి సంజయ్‌కు కెటిఆర్ హెచ్చరిక



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీ-సులు పంపుతానని హెచ్చరించారు. ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికికోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని విమర్శించారు.

# కూనంనేని ఎన్నికపై పిటిషన్ తిరస్కరణ

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య:** కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. గతంలోనే కూనంనేని ఎన్నికపై దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ జలగం వెంకట్రావు సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. కాగా.. అడ్మిషన్ స్థాయిలోనే ఈ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం డిస్మిస్ చేసింది.

# తల్లీకూతరు దారుణ హత్య

### జనగామ జిల్లాలో ఘటన

**జనగామ- నేటి ప్రభాత సూర్య :** జనగామ జిల్లా, జఫర్‌గడ్ మండలం, తమ్మడపల్లిలో తల్లీకూతురు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. అందరితోను కలివిడిగా ఉండే వారు హఠాత్తుగా హత్యకు గురికావడంతో గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన గాలి రాణమ్మ (60), ఆమె తల్లి తుమ్మ అన్నమ్మ (90) ఇద్దరు గుర్తు తెలియని దుండగుల చేతిలో గురువారం రాత్రి హత్యకు గురయ్యారు. ఇంట్లో నిద్రిస్తున్న వారిద్దరిని నిద్రలేపిన దుండగులు హత్య చేసి, అక్కడి నుండి పారిపోయారు. శుక్రవారం ఉదయం ఈ హత్యోదంతం వెలుగు చూసింది. తమ్మడపల్లి (ఐ)కి చెందిన గాలి జార్జిరెడ్డి మొదటి భార్య సుందరి. వీరికి ఇద్దరు సంతానం. కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుందరి అనారోగ్యంతో మృతి చెందిన అనంతరం జార్జిరెడ్డి దేవరుప్పుల మండలం, నీర్మాలకు చెందిన తన భార్య స్వంత సోదరి రాణమ్మను రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కూతురు ఉంది. జార్జిరెడ్డి 25 సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. దీంతో గ్రామంలో ఒంటరిగా ఉంటున్న రాణమ్మ తన తండ్రి మృతి చెందడంతో తల్లి అన్నమ్మను తమ్మడపల్లి (ఐ)కి తీసుకువచ్చి పోషించుకుం టోంది. గత ఏడేళ్లుగా ఇద్దరూ కలిసి ఉంటున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న తల్లీకూతురు గుర్తు తెలియని దుండగుల చేతిలో హత్యకు గురికావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట్ ఎసిపి అంబటి నర్సయ్య, సిఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐ బి రామ్ చరణ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను వరంగల్ ఎంజిఎంకు తరలించారు. కాగా, వీరిద్దరి హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# మెదక్ ఎంపి రఘునందన్‌కు బెదరింపులు

### సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రంలోగా చంపేస్తామని హెచ్చరించారు. ఆయనకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఆరోసారి. తాజాగా 9404348431 నెంబర్ నుంచి ఫోన్ వచ్చినట్లు-పోలీసులకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్ముంటే కాపాడు కోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ విమర్శలు



**బెంగళూరు- నేటి ప్రభాత సూర్య :** ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు-దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోందని ప్రశ్నించారు.

# సంపాదకీయం

## టెంపరితనంను ఎదురించాల్సిందే!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియచేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపినట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈ క్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి.

ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. '

అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహరించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికి సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు.

రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు. ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని విశ్లేషిస్తున్నారు.

భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది. మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

# మాటల్లేవు.. మాట్లాడుకోవడాలు లేవు



## భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు

**నేటి ప్రభాత సూర్య డెస్క్ :** భారీ సుంకాలతో భారత్‌పై అన్యా యంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

# భారత్ వ్యూహాత్మక అడుగులు

- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ
- తాజా పరిణామాలపై ఇరు నేతలు చర్చ



**నేటి ప్రభాత సూర్య డెస్క్ (మాస్కో) :** గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలో పేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సల హాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమా వేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది.ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోం ది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది.భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపా డటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమె రికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటుందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు. మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ- కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమా వేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్-రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

# మెడిసిటీ కళాశాలలో గంజాయి కేసు

**మేడ్చల్- నేటి ప్రభాతసూర్య :** వైద్య విద్యార్థులు కూడా గంజాయి మత్తులో పడ్డారు. ఏకంగా సీనియర్లు అమ్మడం, జూనియర్లు దానికి అలవాటు పడడం జరిగింది. మేడ్చల్ మెడిసిటీ- మెడికల్ కళాశాలలో గంజాయి కేసులో కొత్తకోణం బయటపడింది. మూడేళ్లుగా కాలేజీలో చదువుతున్న వైద్య విద్యార్థులు కూడా గంజాయిని విక్రయిస్తున్నట్లు- విచారణలో తేలిందని హైదరాబాద్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీస్ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌పై ఈగల్ పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్‌లో మెడిసిటీ- వైద్య విద్యార్థులు గంజాయి తీసుకున్నట్లు- గురువారం పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ టెస్టులో గంజాయి పాజిటివ్ వచ్చిన పలువురు విద్యార్థుల్ని డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏఎన్‌బీ అధికారులకు మరిన్ని విషయాలు తెలిశాయి. సీనియర్ విద్యార్థులే జూనియర్లకు గంజాయి అలవాటు- చేశారని, వారే వాటిని విక్రయించినట్లు- గుర్తించారు. వైద్య విద్యార్థులకు గంజాయి విక్రయించిన డ్రగ్ పెడ్లర్ బొల్లారానికి చెందిన హరాఫత్ అలీఖాన్‌ను అరెస్టు చేసినట్లు- తెలిపారు.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

## నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం



**న్యూఢిల్లీ - నేటి ప్రభాత సూర్య :** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంత వరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుం దని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రిటైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

## ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ



**నేటి ప్రభాత సూర్య డెస్క్ ::** శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం డేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్టాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

## బురద గూడెంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం





**మంచిర్యాల జిల్లా, (నేటి ప్రభాత సూర్య): ఆగస్టు 8 :** మందమర్రి పట్టణంలోని బురద గూడె త్రిశక్తి అష్టలక్ష్మి, కామాఖ్య దేవి ఆలయం ప్రాంగణంలో మహంకాళి దేవాలయంలో శుక్రవారం సామూహికంగా వరలక్ష్మి వ్రత మహోత్సవం ఘనంగా జరిగింది. మహిళలు సాంప్రదాయ వేషధారణలో కుంకుమార్చనలు చేసి, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించారు. ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ, సౌభాగ్య వృద్ధి, ఆయురారోగ్యాల కోసం ఈ వ్రతాన్ని నిర్వహించామని తెలిపారు. వరలక్ష్మి పూజ చేయడం వలన సకల అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని, కుటుంబంలో శాంతి, సంపద, ఆరోగ్యం నెలకొంటుందని చెప్పారు. మహోత్సవంలో సుమారు వెయ్యి మంది మహిళలు పాల్గొని వాతావరణాన్ని భక్తిరసపరిచారు. మహిళలు పల్లకి అలంకరణ, పుష్పాలతో దేవాలయాన్ని ముస్తాబు చేయగా, మంగళవాయిద్యాలు, భక్తిగీతాలతో కార్యక్రమం మరింత వైభవంగా జరిగింది. పూజ అనంతరం ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

## మంత్రి సీతక్క ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును పరామర్శ



**మంచిర్యాల జిల్లా. (నేటి ప్రభాత సూర్య): హైదరాబాద్, ఆగస్టు 8:** రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును పరామర్శించారు. ఇటీవల కాలికి గాయమై బాధపడుతున్న ఆయన ప్రస్తుతం హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంత్రి సీతక్క ఆసుపత్రికి వెళ్లి ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా తిరిగి రావాలనే అభిలాష వ్యక్తం చేశారు. ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యపరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ప్రేమ్ సాగర్ గారు మన మంచిర్యాల ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తారు. ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో తిరిగి రాక, ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని మనందరి కోరిక" అని అన్నారు. ఆసుపత్రిలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అనుచరులు, పార్టీ నాయకులు సీతక్కతో మాట్లాడారు.

## ప్రభుత్వ పథకాలు విద్యార్థులకు అందేలా చూడాలి

### అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి



**మంచిర్యాల, (నేటి ప్రభాత సూర్య): ఆగస్టు 8:** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు ప్రతి విద్యార్థి వరకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి సూచించారు. శుక్రవారం జిల్లా విద్యాధికారి (డీఈఓ) యాదయ్యతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ, పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, స్కాలర్షిప్లు సమయానికి అందించడమే కాకుండా, నాణ్యమైన విద్యాబోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల చదువులో వెనుకబడే పరిస్థితి రాకుండా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, మోడల్ స్కూల్స్ ద్వారా ప్రతిభావంతులను తయారు చేయడంలో ఎంఈఓలు కీలకపాత్ర పోషించాలని ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అవసరమైన వసతులు, శుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవడం చాలా అవసరమని, అందుకు సమన్వయంతో పని చేయాలని శ్రీనివాసచారి ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

## బొగ్గు గనుల ప్రాంతాల్లో పర్యటించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి ప్రభాత సూర్య):** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో ఉన్న బొగ్గు గనుల ప్రాంతాల్లో సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్)చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి, జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పిలో పర్యటన అనంతరం కొత్తగూడెం జిఎం కార్యాలయం నందు వివిధ విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాధావత్ వెంకన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం శాలెం రాజు నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను వాటి యొక్క రికార్డులను వివరించారు. బొగ్గు ఉత్పత్తి రవాణా ఓబి బ్లాస్టింగ్ లోడింగ్ పనులను జిఎం ఎం.షాలేం రాజుని డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని బొగ్గు ఉత్పత్తి రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించి రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. సింగరేణిలో ప్రతి ఒక్కరూ అంకితభావం పనిచేసి సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులు అవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం కిష్టారం ఓసి జేవిఆర్ ఓసిల నందు ప్లాంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం శాలెం రాజుతో పాటు ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జేవిఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎంవి. నరసింహారావు, జేవిఆర్ సి.హెచ్.పి డీజీఎం(ఈ అండ్ఎం) కె.సోమశేఖర్, డీజీఎం (పర్సనల్) జివి.మోహన్ రావు, డీజీఎం (ఐఈడి)ఎన్.యోహాన్, కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు అధికారులు పాల్గొన్నారు.

## ధార్మికతతోనే సమాజ సంస్కరణ సాధ్యం

### జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబష్షిరిల్ జఫర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):** భౌతిక వాద దృక్పథంతో నేడు సమాజంలో మానవతా విలువలు మంట కలిసి పోతున్నాయి అని జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబష్షిరుల్ జఫర్అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం మధువన్ కన్వెషనల్ హాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనం ఎంతగా అభివృద్ధి చెందిన సమాజంలో చెడులు కూడా అంతే వేగంగా సమాజం వినాశం వైపు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంచి నీళ్ళు లభించడం చాలా కష్టం కానీ మద్యం ఏరులై పారుతుందన్నారు. వివాహ బంధాలు విచ్చిన్నం అవుతున్నాయని ఆన్లైన్ వ్యవస్థ నేడు యువతను చెడు వైపు పోయే విధంగా చేస్తుందన్నారు. స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు గడిచిపోయినా నేటికీ 80 శాతం మంది పేదరికంలో ఉండడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. దీనికి కారణం ప్రజా సేవ పేరుతో నేడు రాజకీయ నేతలు అధిక శాతం ధనవంతులే స్వార్ధపరులే ఉన్నారని తెలిపారు. జమాతే ఇస్లామి హింద్ కార్యకర్తలు సమాజ సంస్కరణ కోసం కృషి చేయాలని కోరారు. దేవుడు ఉన్నాడు అని ఆయన ఒక్కడని నమ్మే ముస్లింలు కుల మతాలకు అతీతంగా సమాజంలోని చెడును దూరం కోసం కృషి చేయడమే నిజమైనా దైవ భక్తి అని అన్నారు. సమాజంలోని ప్రతి రంగంలో ముఖ్యంగా పేదరికానికి దిగువ నున్న వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఫహీముద్దీన్, జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్, షరీఫ్, పట్టణ అధ్యక్షులు



షారుఖ్ యజ్దానీ, జహంగీర్ షరీఫ్, రబ్బానీ, అబ్దుల్ బాసిత్, ఆబీద్, షేహనాజ్, సఫూరా, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు



**మంచిర్యాల జిల్లా, (నేటి ప్రభాత సూర్య): ఆగస్టు 8:** మందమర్రి పట్టణం మొత్తం శుక్రవారం నాడు భక్తి, శ్రద్ధలతో నిండిపోయింది. ప్రతి ఇంటిలోనూ మహిళలు వరలక్ష్మి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే నిద్రలేచి స్నాన సాంప్రదాయాలు పూర్తి చేసుకున్న మహిళలు, ఇంటిని శుభ్రపరిచి, రంగురంగుల ముగ్గులతో ఆవరణలను అలంకరించారు. ఆ తరువాత పూజా మండపాలను పూలతో, తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. భక్తజనులు సంపద సమృద్ధి ప్రసాదించే దేవి లక్ష్మిని ఆరాధిస్తూ మంత్రోచ్చరణల నడుమ వ్రతాలు నిర్వహించారు. వ్రతంలో భాగంగా ప్రత్యేక నైవేద్యాలు సమర్పించగా, కొందరు మహిళలు పంచాయతీ, కాలనీ సంఘాల ఆధ్వర్యంలో సమూహ వ్రతాలలో పాల్గొన్నారు. పసుపు, కుంకుమలతో అలంకరించిన కలశం, చక్కగా సిద్ధం చేసిన వ్రతదేవత విగ్రహం ఆకట్టుకుంది.

సాయంత్రం వేళ పల్లెలు, వీధులు భక్తి గీతాలతో మార్మోగాయి. పొరుగింటి వారితో కలసి వ్రతకథలు విన్న మహిళలు, పరస్పరం తాంబూలాలు పంచుకొని



ఆనందం పంచుకున్నారు. వ్రతం ముగిసిన అనంతరం ప్రసాదాన్ని అందరూ స్వీకరించారు. మొత్తం పట్టణం పూల సుగంధం, దీపాల కాంతితో ఓ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## శ్రీ రాగా స్కూల్లో రక్షాబంధన్ సందడి





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని మేదర బస్తీలో ఉన్న శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతం, రక్షా బంధన్ పండుగలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ వర ప్రసాద్, డైరెక్టర్ కవితతో పాటు ఉపాధ్యాయులు అమ్మవారికి పూజలు చేసి వాయనాలు అందించారు. చిన్నారులు విద్యార్థులు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు పొందారు. రెండు పండుగలతో స్కూల్ లో సందడి వాతావరణం ఏర్పడింది. కార్యక్రమంలో సర్వేశ్వరరావు, సురేష్ కుమార్, బాలు భువన, కవిత, శోభారాణి, మహేశ్వరి, శ్రావణి, రోహిణి, ముస్కాన్, అనుష, మహేశ్వరి, నౌషిన్, రేష్మా పాల్గొన్నారు.

## ఘనంగా కెకె-1లో వరలక్ష్మీ వ్రతం



**మందమర్రి ఏరియా (నేటి ప్రభాత సూర్య):ఆగష్టు. 8:** కెకె-1 సి ఎస్ పి దుర్గ భవాని దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారి నర్సింగ్ భవాని ఆధ్వర్యంలో శ్రావణమాసంలో లక్ష్మీదేవికి ప్రీతికరమైన ఈ ప్రత్యేక పూజలు మహిళా భక్తుల సమక్షంలో జరిగాయి. ఉదయం నుంచే మహిళా భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, కుంకుమార్చనలు, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా పూజారి నర్సింగ్ భవాని మాట్లాడుతూ, పవిత్ర శ్రావణమాసంలో శుక్రవారం రోజు అమ్మవారికి అత్యంత ఇష్టమని, ఈ రోజున వ్రతాలు, పూజలు నిర్వహించిన భక్తుల కోరికలు నెరవేరుతాయని ఆశీర్వదించారు.

## మాలోత్ కేస్లీకి కొట్టి బృందం నివాళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):** వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వదిన సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బలరాం నాయక్ పెద్దమ్మ మాలోత్ కేస్లీ దశ దిన కర్మ కార్యక్రమానికి శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు తన మిత్ర బృందం హాజరు కావడం జరిగింది. ముందుగా దివంగత మాలోత్ కేస్లీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాండూరు రజాక్, గోనె సురేష్, తంబళ్ల శీను, గుగులోతు కృష్ణ, గడ్డిగుట్ట హుస్సేన్, బోడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛీ.. గలీజ్..!

- చెత్త తొలగించారు.. దుర్వాసన పోదు
- ప్రధాన రోడ్డు పక్కన చెత్తకుప్పలు
- చెత్తకుండీ లేక అస్తవ్యస్తంగా పారిశుధ్యం
- నిర్లక్ష్యంలో అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఎక్కడ చెత్త అక్కడే పేర్కుపోయి ఉండడం వల్ల వాటి నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు సతమతమవుతున్నారు. కార్పొరేషన్ పరిధిలోనే కాకుండా ఆయా మండలాల పరిధిలోని పలు గ్రామపంచాయతీలో కూడా పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. పేరుకుపోయిన చెత్తకుప్పలు వానకు తడిసి ఎండకు ఎండి కుళ్ళి కంపు కొడుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు బేజారవుతున్నారు. ప్రతిరోజు పారిశుధ్య సిబ్బంది వీధుల్లో పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించే విషయంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారనే వాదన ప్రజల నుండి వినబడుతుంది. అధికారుల పర్యవేక్షణ లేని కారణంగానే కార్పొరేషన్ గ్రామపంచాయతీలలో పారిశుధ్యం వ్యవస్థ దారుణంగా తయారైందని మండిపడుతున్నారు. చెత్త నుంచి దోమలు విజృంభించడంతో రాత్రి సమయంలో జాగారం చేయాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమ కాటు వల్ల అనేక మందికి విష జ్వరాలు సోకి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వర్షాకాలం అంటేనే వ్యాధుల



సీజన్ అని అధికారులు తెలిసినప్పటికీ ముందస్తుగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరమని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**బాబు క్యాంపులో చెత్తకుప్పలు దర్శనం..**

చుంచుపల్లి మండల పరిధిలోని పలు వీధుల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. రోజుల తరబడి చెత్తకుప్పలు అలానే కనబడుతున్నాయి తప్ప వాటిని



తొలగించే వారే కరువయ్యారు. మెయిన్ రోడ్డుపైనే చెత్త కుప్పలు ఇలా ఉంటే వార్డుల్లో ఇంకా ఎలా ఉంటుందోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బాబు క్యాంప్ మెయిన్ రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తకుప్పను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బిజెపిని బలోపేతం చేయాలి

- కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్
- చింతుల్ల, ధర్మానగూడలో ఇంటింటి ప్రచారం
- జోరుగా కొనసాగుతున్న సంపర్క్ అభియాన్
- బిజెపి మండల అధ్యక్షుడు విజయ నాయక్



**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 08):**
యాచారం మండలంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో చింతుల్ల, ధర్మన్నగూడ గ్రామాలలో సంపర్క్ అభియాన్ ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ రెండు గ్రామాలలో స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి కైవాసం చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగని యాదయ్య, మాజీ సర్పంచ్ అంబుజి జగదీష్ యాదవ్, గోగి కార్ రమేష్, మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, మాజీ మండల బిజెపి అధ్యక్షుడు తాండ్ర రవీందర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్, నాగని రామదాస్, సందీప్ రెడ్డి, దేవరకొండ ఈశ్వర్, కుంచారం సందీప్ రెడ్డి, కొండాపురం నాగరాజు, నరసింహ, నాగని కుమార్, పాండు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో సదర్ కాంట్రాక్టు పై చర్యలు తీసుకోవాలి

- టెండర్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలి
- సగం పనులే చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్
- వైద్యులపై దురుసుగా ప్రవర్తించిన కాంట్రాక్టర్
- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటాం : ఏఈ సిద్ధార్థ్







**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 08):**
యాచారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి శిథిలా వ్యవస్థలో ఉన్న పునర్నిర్మాణం కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 50 లక్షలు నిధులు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ సుమారు 6 నెలల నుండి ఆసుపత్రి పనులను కొనసాగిస్తున్నారు. ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలని వైద్యాధికారులు అడిగితే ఆ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. జర్నలిస్టులు, వైద్యాధికారులు ఆ కాంట్రాక్టర్ తోని ఏం మాట్లాడినా దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. ఆస్పత్రి పనులను 70% పనులు పూర్తి చేశారు. మిగతా పెండింగ్లో ఉన్న పనులు కిటికీలు, డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్లు, వార్డులలో నిర్మాణ పనులను సరిగా చేయలేదని స్థానికులు, ప్రజలు వాపోతున్నారు. మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మాకు అండదండలు ఉన్నాయని ఆ కాంట్రాక్టర్ రెచ్చిపోతున్నాడు. 50 లక్షల నిధులు పనులు పూర్తి చేయకుండా, ఇంకా 20 లక్షలు బడ్జెట్ కావాలని సదర్ కాంట్రాక్టర్ డిమాండ్ చేస్తున్నాడు. ప్రభుత్వ పనులు నాసిరకంగానే చేస్తాం, ఏం చేసుకుంటారో చేసుకోండి, పెట్టుబడి మొదట మేమే పెడుతున్నాం, పనులు చేసిన డబ్బులు ఎప్పుడొస్తావో ఏమో, అందుకే తూతూ మంత్రంగా ప్రభుత్వం పనులు చేస్తేనే, కాంట్రాక్టర్లకు గిట్టుబాటు అవుతుందని జర్నలిస్టులకు తెలియజేశారు. బిల్లులు రావాలంటే అధికారులు సంతకం పెట్టాలి, కానీ అధికారులకు చేయి తడిపితే గాని వారు బిల్లు చేయట్లేదు. అందుకని అంత మా ఇష్టం వచ్చినట్లు నిర్మాణ పనులను చేసుకుంటూ పోతాం. ఇదంతా ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలిసిన విషయమేనని జర్నలిస్టులతో మాట్లాడారు.

**కాంట్రాక్టర్ వెంకటరెడ్డి పై చర్యలు తీసుకుంటాం**
ప్రభుత్వాసుపత్రి నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని ఏ ఈ సిద్ధార్థ అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయా లని కాంట్రాక్టర్కు చెప్పాం. ఆయన నిర్లక్ష్య వైఖరి వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. గదులలో పెయింటింగ్ పూర్తి అయ్యింది. మిగతా పరు లను వేగవంతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**విద్యుత్ అధికారులతో సమీక్ష**



**షాద్‌నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్,(ఆగస్టు 8):**
నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పోల్స్, వైర్లు లభ్యతలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిన వెంటనే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలసి పెద్ద ఎత్తున ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సామాగ్రి మంజూరు చేయించుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న సామాగ్రితో వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు.ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్నపుడు వెంటనే బదులుగా అమర్చేందుకు ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తినపుడు విద్యుత్ సిబ్బంది తక్షణమే స్పందించి పరిష్కరించాలన్నారు. సమీక్షలో అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, విద్యుత్ డీఈలు, ఎడిఈలు, ఏఈలు, ముఖ్య నాయకులు బాబర్ అలీఖాన్ , కృష్ణారెడ్డి, కే. చెన్నయ్య, రఘునాయక్, శ్రీకాంత్ రెడ్డి,తదితర నాయకులు ,పాల్గొన్నారు.

## భారత వాయుసేన మద్దతుతో రూఫ్ టాప్ స్లిధరింగ్ ప్రత్యేక శిక్షణ





**ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్(ఆగస్టు 8 )**
గురునానక్ విద్యాసంస్థలో ఎస్‌సిజి-ఎన్‌ఎస్‌జీ (నేషనల్ సెక్యూ రిటీ గార్డ్) భారత రక్షణ బలగాల ద్వారా ఐఏఎఫ్ (భారత వా యుసేన) మద్దతుతో ప్రతిష్టాత్మక రూఫ్ టాప్ స్లిదరింగ్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారంనిర్వహించడం జరిగింది.
హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రానికి చెందిన నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ ఎస్ జి) యొక్క 28 స్పెషల్ కాంపోజిట్ గ్రూప్ (ఎస్ సి జి) హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం సమీ పంలోని గురునానక్ విద్యాసంస్థలో భారత వాయు సేన (ఇం డియన్ ఎయిర్ ఫోర్స్ ఐఏఎఫ్) హెలికాప్టర్ల సహాయంతో హై-ఇంటెన్సిటీ రూఫ్ టాప్ స్లిదరింగ్ అనే ప్రత్యేక శిక్షణ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఉగ్రవాద వ్యతిరేక చర్యలు మరియు పట్టణ యుద్ధ పరిస్థితుల్లో అత్యవసరంగా అవసరమయ్యే వేగవంతమైన ప్రవేశం మరియు బయటికి తరలింపు (ఇన్‌స్ట్రక్షన్, ఎక్స్ట్రాక్షన్ ) చర్యలను వేగంగా తీసుకోవడం, అపాయంలో ఉన్న ప్రజలను ఉగ్రదాడులనుండి కాపాడడం తద్వారా ఉగ్రమూకలను మట్టుపెట్టడం, కమాండోలు (జవాన్లు) సమయానుగుణంగా సమన్వయం చేసుకుంటూ ఖచ్చితమైన కార్యాచరణలను సాధన చేయడం ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో గురునానక్ విద్యాసంస్థలు సమకూర్చిన మౌలిక సదుపాయాలకు ఎన్ ఎస్ జి యాజమాన్యాన్ని అభినందించి ధన్యవాదాలు తెలియజేసారు. గురునానక్ విద్య సంస్థల వైస్ ఛైర్మన్, గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డా. హెచ్.ఎస్. సైనీ మాట్లాడుతూ, భారత వాయు సేన, ఇండియన్ ఆర్మీ, పార మిలిటరీ కి సంబందించిన కమాండోలు పాల్గొన్న ఇలాంటి జాతీయ స్థాయి ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా ఉందని, దేశం యొక్క రక్షణ బలగాల సన్నద్ధతకు చిన్నగా అయినా తమవంతు సహకారం అందించ కలిగినందుకు గర్వంగా ఉందని అందుకు సహకరించిన రక్షణ బలగాల అధికారుకు అభినందించి ధన్యవాదాలు తెలియచేసారు.

## ఘనంగా పండగల సాయన్న జయంతి





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 8) :**
షాద్‌నగర్ పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న పండగల సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ... పేద ప్రజల కోసం దానధర్మాలు చేసిన ప్రజానాయకుడిగా, పెత్తందారుల అన్యాయాలకు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బహుజనుల పక్షాన బందూకు ఎత్తి పోరాడిన నల్లమల ఉద్యమ వీరుడిగా పండగల సాయన్న చరిత్రలో నిలిచారు. అని మాట్లాడుతూ తెలిపారు. భూస్వాముల దౌర్జన్యాలను అడ్డుకొని, ఆకలితో అలమటిస్తున్న పేదల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన ఆయనను “తెలంగాణ రాబిన్ హుడ్”గా ప్రజలు గౌరవిస్తారు అని అన్నారు
దక్షిణ భారతదేశంలో రెండు కోట్లకు పైగా జనాభా కలిగిన ముదిరాజ్ సమాజానికి స్ఫూర్తిదాయక నేతగా నిలిచిన పండగల సాయన్న, ప్రజలను దోచుకున్న దొరల సంపదను పేదలకు పంచిన మహావీరుడు. నిరంకుశ అధికారులను ఎదుర్కొని, సొంత పాలనా వ్యవస్థను నెలకొల్పి, బహుజన రాజ్య నిర్మాణానికి మార్గదర్శకుడైన ఆయన జీవితం నేటికీ ప్రజాకథల రూపంలో గళమెత్తుతూనే ఉంది అని అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య స్మరించారు.
ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, కేశంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు , నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు మంగ మధు ముదిరాజ్, కాంగ్రెస్ యువ నాయకులు నీరటి వాసు, రాజమోని నర్సింగ్ రాజ్, రాజమోని జగదీశ్వర్ ముదిరాజ్, బొల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో నిరసన





**ఇబ్రహీంపట్నం-నేటిప్రభాతసూర్య,జోన్ఇంచార్జ్(ఆగస్టు 8)**
బీహార్‌లో ఓట్ల తొలగింపు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )ను వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ ఇబ్రహీంపట్నం లో మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో బస్ స్టాప్ ముందు సాగర్ హైవేపై నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్ మాట్లాడుతూ బీహార్ లో ఓట్ల తొలగింపు ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ )ను వ్యతిరేకిస్తూన్నామన్నారు. బీహార్ ఓడిపోతామనే భయంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లిం, క్రిస్టియన్లను పాక్, బంగ్లాదేశీయులుగా పేర్కొంటూ ఓట్లను తొలగించిందని విమర్శించారు. 60 లక్షల ఓట్లు తొలగిస్తే తాము పోటీ చేసి ఏం లాభమని, పోటీ చేయడం లేదని, ఎలక్షన్లను బైకాట్ చేస్తున్నట్టు తేజస్వి యాదవ్ ప్రకటించారని తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల ప్రక్షాళన కార్యక్రమం చేపట్టారని, దీన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఇండియా, బ్రిటిష్ వ్యాపార ఒప్పందం, జీరో టారిఫ్ మన దేశ ఉత్పత్తిదారులను తీవ్రంగా నష్టపరుస్తుందని అన్నారు. అక్కడ సబ్సిడీపై వస్తువులను తయారు చేసి తక్కువ ధరకు భారత్లో “విక్రయిస్తారని, స్థానికంగా తయారు చేసిన వస్తువులకు గిట్టుబాటు ధర లభించదని, ఉత్పత్తిదారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అణిచివేత ధోరణిని అవలంబిస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను ఇప్పుడిప్పుడే ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధం అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ, మున్సిపల్ కమిటీ సభ్యులు నూతన గంటి పురుషోత్తం, సిపిఎం నాయకులు పి ఎన్ ఎం జిల్లా కార్య దర్శి గణేశ, వాగ్గేయ కారుడు బండి సత్తన్న, జానీ, ఎస్ ఎఫ్ ఐనాయకులు ఎం. శ్రీకాంత్, సిపిఎం నాయకులు, నర్సింహ్మా, దుర్గయ్య, ముగ్గు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండగ ఎఫెక్ట్.. కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండ్లు



**మంచిర్యాల. నేటి ప్రభాతా సూర్య..ఆగష్టు. 8:**
హైదరాబాద్ రాఖీ పండగ సందడి రాజధానిలో ఉప్పొంగింది. సోదరులకు రాఖీ కట్టేందుకు అక్కాచెల్లెళ్లు, కుటుంబ సభ్యులు స్వస్థలాలకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున బయలుదేరుతున్నారు. దీంతో మజిలీ, జేడి మెట్రోపాలిటన్ సహా నగరంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండ్లు ప్రయాణికులతో నిండిపోయాయి.
ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ఆర్టీసీ ‘రాఖీ స్పెషల్’ పేరుతో అదనపు బస్సు సర్వీసులు నడుపుతోంది. అయితే, ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండటంతో బస్సులు సరిపోవడం లేదు. ముఖ్యంగా డీలక్స్, సూపర్ లగ్జరీ వంటి రిజర్వేషన్ బస్సుల సీట్లు ముందుగానే బుక్ కావడంతో అనేక మంది నిరాశ చెందుతున్నారు.చివరి నిమిషంలో ప్రయాణానికి సిద్ధమవుతున్న వారికి సీటు దొరకకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. “మేము ఉదయం నుంచే క్యూలో నిలబడ్డాం, కానీ టిక్కెట్ దొరకలేదు. ఇప్పుడు సాధారణ బస్సులోనే వెళ్ళాల్సి వస్తోంది” అని ఒక ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశాడు.ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ, “రాఖీ పండగను దృష్టిలో పెట్టుకుని అన్ని రూట్లలో అదనపు సర్వీసులు నడుపుతున్నాం. అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు కూడా అందుబాటులోకి తీసుకొస్తాం” అని తెలిపారు.

## 20 ఏళ్లుగా ఉన్న రోడ్డును తొలగించే ప్రయత్నం

**కేశంపేట్ ఎమ్మార్వోకు ఫిర్యాదు**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్,(ఆగస్టు 8):**
కేశంపేట్ మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు రాయికంటి రామచంద్రయ్య (45), రాయికంటి కరుణాకర్ (38) తమ గ్రామంలో 20 ఏళ్లుగా వాడుకలో ఉన్న రోడ్డును తొలగించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ... కేశంపేట్ ఎమ్మార్వోకు లిఖితపూర్వక శుక్రవారం ఫిర్యాదు చేశారు.
రైతులు తెలిపిన వివరాలు బైర్కాన్‌పల్లి నుండి తెట్టికుంట తండా,గోప్లాయాకుంట తండాకు వెళ్లే ఈ రహదారి గతం నుండి ప్రజలకు, రైతులకు సౌకర్యం కల్పిస్తున్నదని, ఇటీవల ప్రభుత్వం ఆ రోడ్డును బీటీ రోడ్డుగా చేయడానికి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అయితే, పక్కనున్న ఓ వ్యక్తి స్వప్రయోజనాల కోసం రహదారిని తొలగించి,మా పొలంలో మట్టి పోసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. ఇలా జరిగితే తమ పొలంలో గుంతలు ఏర్పడి, వర్షపు నీరు చేరి, వ్యవసాయం దెబ్బతింటుందని, భూమి పనికి రాకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్వో స్పందించి, గ్రామానికి వెళ్లి విచారణ చేసి, రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ, ఆర్. ప్రభాకర్, నరసింహతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఇదిగో మీ సమాచారం ఆధారంగా వార్తా రూపంలో, పత్రికా శైలిలో పొడవుగా తయారుచేశాను

### నిరుపేదల ఆకలి తీర్చేందుకై 'అమ్మ ఆదర్శం యూత్' ఉదారత

### రామకృష్ణాపూర్‌లో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలో మిగిలిన ఆహారం వలస కూలీలకు పంపిణీ







**మంచిర్యాల,జిల్లా. నేటి ప్రభాతా సూర్య.ఆగస్టు 8:** "ఆహారం వృథా కాకూడదు ఆకలితో ఎవరూ నిద్రపోవద్దు" అన్న తత్వంతో 'అమ్మ ఆదర్శం యూత్' సేవా సంస్థ మరోసారి మానవత్వం చాటుకుంది. రామకృష్ణాపూర్ పట్టణంలో ఇటీవల నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానంలో మిగిలిన ఆహార పదార్థాలను, ఆహారం వృథా కాకుండా నిరుపేదలకు అందించాలనే బాధ్యతతో ఆ సంస్థ ముందుకు వచ్చింది.విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉపయోగించిన భోజన పదార్థాలు మిగిలి ఉన్నట్లు స్థానిక మోతె రవి సమాచారం అందించగా, 'అమ్మ ఆదర్శం యూత్' వ్యవస్థాపకులు బండారి రవికుమార్, సభ్యులు లింగంపల్లి శ్రీధర్, కస్తూరి కిరణ్ లు వెంటనే స్పందించారు. ఆహారం సేకరించి పట్టణంలోని వలస కూలీలు, పేద కుటుంబాలకు స్వయంగా వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బండారి రవికుమార్ మాట్లాడుతూ "ఎక్కడైనా ఆహారం మిగిలి వృథా కావడమంటే సమాజానికి నష్టం. ఆహారం అవసరమున్న వారికి చేరేలా అందరూ కృషి చేయాలి. మా సంస్థ ఎప్పుడూ ఈ సేవా కార్యక్రమానికి సిద్ధంగా ఉంటుంది" అని తెలిపారు.ఆహారాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు సహకరించిన మోతె రవికి, పోలేరమ్మ గుడి కమిటీ సభ్యులకు సంస్థ ధన్యవాదాలు తెలిపింది. ఆహారం వృథా కాకుండా అవసరమైన వారికి అందించాలనుకునే వారు 'అమ్మ ఆదర్శం యూత్' ఫౌండేషన్‌ను సంప్రదించవచ్చు: 93976 66646

## జై మారుతి అయ్యంగార్ బేకరీని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 8)** మండల పరిధిలోని కుర్మేడు చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జై మారుతి బెంగుళూర్ అయ్యంగార్ బేకరి, స్వీట్స్ దుకాణం ను స్థానిక ప్రజా ప్రతినిదులు,నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను బేకరీ యజమాని సదానంద్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన కుర్మేడు లో చక్కటి నాణ్యతతో కూడిన బేకరి పెట్టడం చాలా సంతోషంగా ఉందని ఈ బేకరినీ స్థానిక నాయకులు,మీడియా మిత్రులతో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందని, వ్యాపార అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషం, మాజీ జడ్పీటీసీ హరి నాయక్,ఈరటి మల్లేష్, కుంభం శ్రీశైలం,ఉప్పు శ్రీశైలం,నాదిరి రమేష్, నాదిరి శ్రీశైలం, చాంద్ పాషా,ఈశ్వరప్ప,గౌస్, షఫీ ,కేతావత్ కిషన్ ,బాణావత్ లక్ష్మణ్, బాణావత్ ప్రవీణ్, ఇస్లావత్ గోవర్ధన్, బాణావత్ రూప్ సింగ్, బుర్రి యాదయ్య, ముద్దం శేఖర్, ఈరటి బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో ఘనవిజయం

**తుర్కయంజాల్ -నేటి ప్రభాతసూర్య:** తుర్కయంజాల్ , ఆదిభట్ల పురపాలక సంఘల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలో లో ఆదిభట్ల మున్సిపాలిటీ పై తుర్కయంజాల్ మున్సిపాలిటీ విజేతగా నిలిచింది. పోటీలో గెలుపొందిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ టీంకు తుర్కయంజాల్ , ఆదిభట్ల , పెద్ద అంబర్ పెట్ మున్సిపల్ కమిషనర్లు కే.అమరేందర్ రెడ్డి , బాల కృష్ణ, రవీందర్ రెడ్డి లు బహుమతులు అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు వ్యక్తుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని వారు అన్నారు.ఆటలు శారీరక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, వృత్తిలో పని ఒత్తిడి అధిగమించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఈ బిక్షపతి , ఎ.ఈ చంద్రశేఖర్ రెడ్డి,, ఆర్వో శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక అధికారి దినేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు రక్షాబంధన్ పర్వదినం



**నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 8)** దైవీశక్తులతో కూడిన శ్రావణ శుద్ధ పూర్ణిమను రాఖీ పూర్ణిమగా, జంధ్యాల పూర్ణిమగా ప్రజలు జరుపుకుంటారు. శక్తిస్వరూపిణిగా వ్యవహరించబడే ఇంటి ఆడపడచు(సోదరి) చేత నేడు రక్షాబంధనం కట్టించుకున్న సోదరులకు దేవతలు రక్షగా నిలిచి అరిష్టాలను తొలగిస్తారని, అన్నింటా అండదండగా నిలుస్తారని విశ్వాసిస్తారు. దేశమంతా నేడు జరుపుకునే రక్షా బంధన్. ఇది సోదరుడు, సోదరి మధ్య ప్రేమ,అనుబంధాన్ని జరుపుకునే పండుగ. ఈ రోజున, సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీని కట్టి, అతని దీర్ఘాయువు, ఆనందాన్ని కోరుకుంటుంది. సోదరుడు ఆమెకు బహుమతులు ఇచ్చి, ఆమెను రక్షిస్తానని వాగ్దానం చేస్తాడు.
రక్షా బంధన్, దీనినే రాఖీ పండుగ అని కూడా అంటారు.శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం, ఆగస్టు 9న రక్షా బంధన్ జరుపుకుంటున్నారు. రాఖీ కట్టడానికి ఉత్తమ సమయం ఉదయం 5:47 నుండి మధ్యాహ్నం 1:24 వరకు ఉంటుందని పంచాంగం చెబుతోంది. నేడు రక్షాబంధన్ జరుపుకునే సోదర, సోదరీమణులకు నేటి ప్రభాత సూర్య దినపత్రిక తరపున రక్షాబంధన్ శుభాకాంక్షలు.

## రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోస్టర్ ఆవిష్కరణ



**మందమర్రి, నేటి ప్రభాతా సూర్య.ఆగస్టు 8:** మందమర్రి కమ్యూనిటీ హాల్లో ఈనెల 31న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి "ఓపెన్ టు ఆల్ స్టైల్" మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల పోస్టర్‌ను శుక్రవారం ఏరియా జిఎం దేవేందర్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ కరాటే క్రీడ శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం పెంపొందించడంలోనే కాకుండా ఆత్మరక్షణకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నేటి పరిస్థితుల్లో యువత, విద్యార్థులు స్వీయరక్షణ నైపుణ్యాలు అలవర్చుకోవడం అవసరమనీ సూచించారు.
ఆగస్టు 31న జరగబోయే ఈ ఛాంపియన్షిప్‌లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్న ఈ పోటీలు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబర్చే వారికి మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. పోటీలను విజయవంతం చేయడానికి క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు సహకరించాలని జిఎం దేవేందర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత శిక్షణ





**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:** యూత్ 4 ఫౌండేషన్, సంస్థ సహకారంతో దివ్యాంగులకు కరీంనగర్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో ఉచిత శిక్షణ, ఇవ్వనున్నట్లు సంస్థ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మొహమ్మద్ షాహిద్, మోరే కృష్ణ, తెలిపారు. శుక్రవారం గన్నేరువరం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఉపాధి పై ఉచిత శిక్షణ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు కంప్యూటర్ .టైలరింగ్. ఎలక్ట్రిషన్. ప్లంబింగ్. బ్యూటిషన్ తదితర కోర్సుల్లో 30 రోజులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు.. కోర్సు పూర్తి చేసిన దివ్యాంగులకు సర్టిఫికెట్ అందజేస్తామని కోర్సును బట్టి లోన్, వృత్తి సామాగ్రిని అందజేస్తామని అన్నారు . దివ్యాంగులు ఈ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి గన్నేరువరం మండల కేంద్రంలోని సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న యూత్ 4 ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో ఫోన్ నెంబర్: 9281152803కు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పాశం ఎల్లయ్య, మల్టీ ట్రైనర్ బత్తిని శారద, కోలుపుల మహేందర్, మొగిలి ఐలయ్య, కొండా శ్రీనివాస్, బుర్ర రామచంద్ర,, ముక్కెర భూమయ్య, బుర్ర భారతి, సంధవేణి తిరుపతి, కాంతాల వసంత్ రెడ్డి, తిప్పర్తి ఉపేందర్, రామంచ మల్లేశం, కొవ్వంపల్లి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిసార్ట్ పై చర్యలు ఎక్కడ...?



**ఆదిబట్ల-నేటి ప్రభాత సూర్య:** అనుమతులు లేని భవనాలను కూల్చి వేయండి ప్రభుత్వం చెపుతుంటే..అందుకు విరుద్ధంగా వ్యవహారిస్తున్నారు ఆది బట్ల మున్సిపల్ అధికారులు..ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు తుంగలో తొక్కి అక్రమంగా రిసార్ట్ నిర్మిస్తున్నా పట్టి పట్టనట్లు అధికారులు వ్యవహరించిన తీరు చూస్తుంటే లక్షల్లో దండుకొని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి..రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఆదిభట్ల పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చకుండా అక్రమ రిసార్ట్ నిర్మాణాలకు తెర తీస్తున్నారు. హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణదారుల నుంచి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రుసుము భారీ మొత్తంలో గండి కొడుతున్నారు. నిలువరించాల్సిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోంది. ఆదిభట్ల మున్సిపల్ పరిధి రాందాస్ పల్లి కి వెళ్లే దారిలో ఓ రిసార్ట్ ను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించడం విమర్శలకు తావిస్తోంది. అనుమతుల రూపంలో ప్రభుత్వనీకిరావాల్సిన అదయానికి గండికొడుతున్న అధికారులు కేవలం మా జేబులు నిండితే చాలు అన్నట్లు వ్యవహారిస్తున్నారు ఇప్పటికైనా మున్సిపల్ ప్రత్యేక అధికారి సంబందించిన అక్రమ నిర్మాణానికి గుర్తించి తగినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు...

## నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్ -నేటి ప్రభాత సూర్య:** రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజ కవర్గంలోని ప్రజలకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి శుభాకాంక్షలు తెలి యజేశారు. అన్నాచెల్లెలు అనుబంధానికి ప్రతీక అని, నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## మనసా దేవి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:** వరలక్ష్మీ వ్రతం శుక్రవారం కావడంతో పూజలు అభిషేకాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. కాసింపేట గ్రామంలో స్వయంభుగా వెలసిన పరమశివుడి మానస పుత్రిక మానసా దేవి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు.108 జంట నాగ లింగాలకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం మహిమాన్విత కలిగిన లక్ష్మీ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. మహిళలు వర లక్ష్మీ వ్రతం, కుంకుమ పూజలు, అమ్మవార్లకు ఒడి బియ్యం పోసి మొక్కలు చెల్లించుకున్నారు .. ప్రదక్షిణాలు చేసి ఎల్లవేళలా కాపాడాలని వేడుకొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు గెలవకుండా ని ఏర్పాటు చేశామని ఆలయ చైర్మన్ ఏలేటి చంద్ర రెడ్డి కమిటీ సభ్యులు ఆలయ పూజారి అమరావతి శర్మ తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ...

### గన్నేరువరంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:** మండల బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గురువారం మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 70 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎరువులు అందుబాటులో ఉన్నప్పటికీ వారే ఒక్కొక్కరు 30, 40 బస్తాలు ఇవ్వాలని జలూమ్ చేస్తూ ఇవ్వకుంటే ఎరువు లేవని ప్రచారం చేయడం తగదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి అసత్య ప్రచారాలు మొదలు పెట్టారని,వారు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులు ను ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ఆల్వాల కోటి, బొడ్డు సునీల్, చింతల శ్రీధర్ రెడ్డి, బద్దం సంపత్ రెడ్డి, చింతలపల్లి నరసింహారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఓ కిరణ్ మై, ఏఈఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగకు సింగరేణిలో సెలవు ఇవ్వండి



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతా సూర్య. ఆగష్టు. 8:** రాఖీ పండుగ సందర్భంగా రేపు శనివారం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి కోరారు. వారు శుక్రవారం సింగరేణి సీఎండ్ ఎన్.బలరాం, డైరెక్టర్ (పా) గౌతంపొట్రూకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు రావడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. అదే విధంగా కంపెనీ ఉత్పత్తికి సైతం అంతరాయం కలుగుతుందన్నారు. కోల్ ఇండియా యాజమాన్యం రాఖీ పండగకి వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇక్కడ కూడా రాఖీ పండగకు సెలవుఅమలు చేయాలని టీబీజీకేఎస్ కోరుతోం దన్నారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మనో భావాలను అర్థం చేసుకుని సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకుని సింగరేణి వ్యాప్తంగా ఆదేశాలు జారీ చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం



## ఆసియాకప్‌లో ఆడేదెవరు?

ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సిరీస్‌లో విశేషంగా రాణించిన కొంతమంది భారత స్టార్లు ఆసియాకప్‌లో ఆడటం లేదు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్‌లో భాగంగా ఇంగ్లాండ్‌పై 3 టెస్టులు మాత్రమే ఆడిన బుమ్రా.. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియాకప్‌కు దూరమయ్యే అవకాశముంది. భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్‌కు ఓపెనింగ్ పొజిషన్‌లో చోటు దక్కడం లేదు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ కుదురుకోవడంతో ఫస్ట్ చాయిస్ ఓపెనర్లుగా వారినే ఆడిస్తున్నారు. కాస్త స్లోగా ఆడే గిల్.. టీ20 ప్రణాళికల్లో ప్రస్తుతానికి లేడు. అలాగే దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ కు తను కెప్టెన్ గా ఎన్నికవడంతో ఆసియాకప్ నుంచి తను తప్పుకోక తప్పదు. అలాగే తను వెస్ట్ జోన్ కు ఎంపికవడంతోపాటు దులీప్ ట్రోఫీలో ఆడటంతో జైస్వాల్ ఆసియా కప్ ను మిస్సవ్వక తప్పదు.ఇంగ్లాండ్ పర్యటనలో పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమైన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ .. ఆసియా కప్ కు కూడా దూరమవడం ఖాయం.



## చెన్నైకి గుడ్ బై చెప్పనున్న అశ్విన్!

2026 ఐపీఎల్ సీజన్‌కు చాలా సమయం ఉన్నప్పటికీ ట్రేడింగ్‌పై రోజుకో చర్చ తెరపైకి వస్తుంది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ జట్టును వీడేందుకు నిర్ణయించుకున్నాడని రీసెంట్‌గా వార్తలు రాగా, సీనియర్ ప్లేయర్లు రవిచంద్రన్ అశ్విన్ కూడా అదే బాటలో నడిచేందుకు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. తాజాగా అతడు కూడా తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీకి రిక్వెస్ట్ చేశాడనని సమాచారం. రవిచంద్రన్ అశ్విన్ తనను రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్‌కు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. అయితే దీనిపై అశ్విన్ నుంచి గానీ లేదా ఫ్రాంచైజీ నుంచి గానీ, అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఐపీఎల్ తొలి ఎడిషన్ నుంచి ఆడుతున్న అశ్విన్, 2008 నుంచి 2015 వరకు చెన్నైతోనే ఉన్నాడు. ఆ తర్వాత దాదాపు తొమ్మిది సీజన్లలో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, పుణె సూపర్ జెయింట్స్ తదితర జట్లకు ఆడాడు. ఇక దాదాపు పదేళ్ల తర్వాత ఈ సీజన్?లోనే అశ్విన్ చెన్నైలో చేరాడు. అశ్విన్?ను చెన్నై 2024లో జరిగిన మెగావేలంలో రూ.9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. 2025 సీజన్‌లో 9 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 7 వికెట్లే తీసి నిరాశపర్చాడు.

## నాలుగో స్థానానికి పడిపోయిన ఇంగ్లండ్

సొంతగడ్డపై భారత్ ఇచ్చిన షాక్ నుంచి ఇంగ్లండ్ కోలుకోలేకపోతుంది. ఐదు టెస్టుల అండర్సన్- సచిన్ ట్రోఫీలో అసాధారణ ప్రదర్శన కనబర్చిన భారత్ 2-2తో సమం చేసుకుంది. ఈ సిరీస్ అసాంతం అసాధారణ ప్రదర్శన కనబర్చిన భారత్.. ఇంగ్లండ్‌ను ఉక్కిరి బిక్కిరి చేసింది. ఈ ఫలితం కారణంగా డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఇంగ్లండ్ నాలుగో స్థానానికి పడిపోయింది. మరోవైపు భారత్ మూడో స్థానంలో కొనసాగుతోంది. అయితే డబ్ల్యూటీసీ ఛాంపియన్‌షిప్‌ను డబుల్ టైర్ విధానంలో నిర్వహించాలని ఐసీసీ భావిస్తోంది. అయితే ఈ ప్రతిపాదనను ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు(ఈసీబీ) వ్యతిరేకిస్తుంది. టూ టైర్ విధానంలో ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తే.. ఇంగ్లండ్ తక్కువ స్థాయి దేశాలతో మ్యాచ్‌లు ఆడాల్సి వస్తుంది. టాప్ పెర్ఫామెన్స్ కనబర్చే భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ టాప్ గ్రూప్‌లో ఉంటే.. ఇంగ్లండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, జింబాబ్వే, వెస్టిండీస్ జట్లతో ఇంగ్లండ్ రెండో గ్రూప్‌లో ఆడాల్సి ఉంటుంది. అదే జరిగితే తక్కువ స్థాయి జట్లతో ఆడటం వల్ల ఇంగ్లండ్ రెవెన్యూపై దెబ్బపడుతుంది.



## సిరాజ్‌ను మారాజులా చూసుకోవాలి

### టీమిండియా మాజీ పేసర్ ఆర్పీ సింగ్

ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించి అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను నిలువరించి.. బుమ్రా లేకపోయినా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మహ్మద్ సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్. ఇప్పుడు టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత, భారత మాజీ ఆటగాడు మహ్మద్ సిరాజ్ గురించి పెద్ద ప్రకటన చేశాడు. మహ్మద్ సిరాజ్ గాయపడకుండా కాపాడాలని టీమిండియా మాజీ పేసర్ ఆర్పీ సింగ్ టీమిండియా మేనేజ్‌మెంట్‌ను హెచ్చరించాడు. ఆర్పీ సింగ్ మాట్లాడుతూ.. ఫాస్ట్ బౌలర్లకు గాయాలు కావడం చాలా పెద్ద ప్రమాదం అని అన్నాడు. ఎందుకంటే వారు చాలా తక్కువ సమయంలో చాలా మ్యాచ్‌లు ఆడారు. బుమ్రా వర్క్‌లోడ్‌ను మ్యానేజ్ చేసినట్లే, సిరాజ్ వర్క్‌లోడ్‌ను కూడా మ్యానేజ్ చేయాలి. సిరాజ్ కూడా ఇప్పుడు బుమ్రా లీగ్‌లోకి వచ్చాడు. అతను గాయపడకుండా కాపాడుకోవాలి. మనం అతని పనిభారాన్ని తీవ్రంగా పరిగణించాలి. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అతను నిజంగా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్ట్ మ్యాచ్‌ల్లో మొహమ్మద్ సిరాజ్ 23 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.



## చిత్రీకరణలు ఆపాల్సిందే

### తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం

సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్లతో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో యజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.



నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా



## మళ్లీ లైన్‌లోకి అనుపమ

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డిటెక్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్ట్స్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్స్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్ఛీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.




## అఖండ-2.. రెడీ

నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహ, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు.

## బుల్లితెరకు స్మృతి రీ ఎంట్రీ

### ఒక్కో ఎపిసోడ్‌కు 14 లక్షల భారీ పారితోషికం

కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నటి స్మృతి ఇరానీ ప్రస్తుతం ప్రధాన పాత్రలో నటిస్తున్న హిట్ ధారావాహిక 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' తో బుల్లితెరపై రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సీరియల్ కోసం ఆమె ఒక్కో ఎపిసోడ్‌కు రూ.14 లక్షల వరకు పారితోషికం తీసుకున్నట్లు వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.